మార్కెట్లను వాడుకలోకి తెస్తాం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పరిశీలన



ఖలీల్‌వాడి మార్కెట్‌లో..



అహ్మదీబజార్‌లో మార్కెట్ భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను అందుబాటులోకి తీసుకురావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయ గుప్తా అన్నారు. నగరంలోని అహ్మద్‌బజార్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను, ఖలీల్‌వాడీలో అసంపూర్తిగా నిర్మించిన మార్కెట్ భవనాన్ని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుమారు రూ. 9 కోట్ల వ్యయంతో 101 షెటర్లు నిర్మించిన భవనం రెండేళ్లుగా వృథాగా ఉండటం సరికాదన్నారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూస్తానన్నారు. ఖలీల్‌వాడిలోని మల్టీపుల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం రూ. 4.50 కోట్ల వ్యయంతో నిర్మించామని, రూ.1.50 కోట్లు ఖర్చుచేస్తే పూర్తి భవనం పూర్తవుతుందని అధికారులు తెలిపారు. ప్రజల కోసం నిర్మించిన భవనాలు లబ్ధిదారులకు వెంటనే అందేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కమిషనర్ దిలీప్‌కుమార్, ఈఈ మురళీమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా అపూర్వ స్కూల్ వార్షికోత్సవం



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ అర్బన్: నగరంలోని ఖలీల్‌వాడిలో ఉన్న అపూర్వ స్కూల్ 25వ వార్షికోత్సవం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ కుసుమలత రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ స్మిత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్



మొటాటిరెడ్డి కల్యాణ మండపం ఆధ్వర్యంలో

నిజామాబాద్ నాగారం/ మోపాల్/ నిజామాబాద్ అర్బన్: జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కరిపె రవీందర్, చంద్రమోహన్, నారాయణరెడ్డి, బుస అంజనేయులు, ఆకుల ప్రసాద్, రవిచందర్, దారం భూమన్న, కరిపె మధుసూదన్, సుధాకర్, విజయ భాస్కర్, సుమన్ కుమార్, శేఖర్, గోవర్ధన్ ఉత్తం, భోజన్న పాల్గొన్నారు. నగర శివారులోని బోర్గం(పి)లో ఉన్న మొటాటిరెడ్డి కల్యాణ మండపం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఈగ సాయిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శివ ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రన్న, అభిలాశ్, మాసుల్ సాయి రెడ్డి, మహేందర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, పోతరెడ్డి, మోహన్‌రెడ్డి, హన్మాండ్లు, సుధాకర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ డీఈవో అశోక్ ఆవిష్కరించారు. కృష్ణవేణి, బట్టు బద్రీనాథ్, రామకృష్ణారెడ్డి, కీర్తి సుదర్శన్, కిషన్, సంజయ్, శ్రీనివాస్, గంగాధర్, సురేందర్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను డీఈవో ఆవిష్కరించారు. సాయిరెడ్డి, నారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్ రెడ్డి, నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజాలో రోడ్డుభద్రత వారోత్సవాలు



వాహనానికి స్టిక్కర్లు అతికిస్తున్న అధికారులు

ఖలీల్‌వాడి: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద వాహనాలకు రేడియం రిఫ్లెక్టివ్ టైప్స్ అతికించారు. కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర రావు, ఆర్మూర్, సాలురా, నిజామాబాద్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు వివేకానందరెడ్డి, అజయ్ కుమార్‌రెడ్డి, కిరణ్‌కుమార్, అధికారులు, టోల్ ప్లాజా మేనేజర్ అనిల్, సేఫ్టీ మేనేజర్ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

మాణిక్‌భవన్ పాఠశాలలో..

జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా నగరంలోని మాణిక్ భవన్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.కిరణ్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీటీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానాలు..



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గవర్నర్



పండర్ దిగంబర్‌ను సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్‌రూరల్/ నిజామాబాద్‌నాగారం/ జక్రాన్‌పల్లి: రూరల్ మండలంలోని గుండారం ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆరోగ్యరాజ్‌ను రాష్ట్ర విజువల్లి చాలెంజ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాలువతో ఘనంగా సన్మానించారు. 15 ఏళ్లుగా రాష్ట్రస్థాయిలో సంస్థకు ఘనమైన సేవలు అందిస్తూ, ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు చక్కని బోధనలు అందిస్తున్న ఆరోగ్యరాజ్ సేవలను గుర్తించి గవర్నర్ సత్కరించారు. ఆరోగ్యరాజును పాఠశాల హెచ్‌ఎం బి అమర్‌నాథ్ అహల్య, శ్రీపాద్, గిరిధర్, డాక్టర్ దస్తగిరి, నవీనకుమారి, నరేంద్ర మూర్తి తదితరులు అభినందించారు. యువజన వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితా పోటీల్లో పాల్గొన్న గుండారం విద్యార్థిని కృష్ణవేణిని యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి స్మితాసబర్వాల్ అభినందించారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన కృష్ణవేణి రాష్ట్ర స్థాయిలో పోటీలో పాల్గొనడంపై ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. నగరంలోని గౌతంనగర్ ఆర్యక్షత్రియ సమాజ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పండర్ దిగంబర్‌ను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో నాగరాజు, సూర్యవంశీ, బాలాజీ జాదవ్, సంజు కళ్యాణ్‌కర్, గోవింద రావు, గుండాజీ మోరే, తుకారాం బుచేలే, నారాయణ కదం, రాంరావు, గణేశ్, శివాజీ, సంతోష్, మనోహర్, శ్యామ్, నర్సింగ్, రాజ్‌కిరణ్, సాయి బోస్లే తదితరులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలం సికింద్రాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు ప్రతాప్‌ను మాజీ ప్రజాప్రతినిధులు సన్మానించారు. కుంచాల రాజు, మైదం రాజన్న, తలారి గంగాధర్ పాల్గొన్నారు.

సమాచారం..

రేపు ఎమ్మెల్యేల ఇంటి ఎదుట ధర్నా

నిజామాబాద్ సిటీ: ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న ఎమ్మెల్యేల ఇళ్ల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు నూర్జహాన్ పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.ఆశావర్కర్ల సమస్యలపై డీఎంహెచ్‌వోకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఆశలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని పోరాడుతున్నట్లు పేర్కొన్నారు. నాయకులు రేణుక, సుకన్య, రేవతి,అనిత, లలిత,గీత, గౌరి,సుమలత పాల్గొన్నారు.

11న మాధవరావు సంస్మరణ సభ

సిరికొండ: జిల్లా కేంద్రంలో ఈ నెల 11న మానవ హక్కుల వేదిక నాయకుడు గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను నిర్వహించనున్నట్లు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య తెలిపారు. మండలంలోని గడ్కోల్‌లో సభ వాల్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు కారల్‌మార్క్స్, గంగాధర్, నర్సాగౌడ్, గులాంహుస్సేన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

తెయూ(డిచ్‌పల్లి): విద్యార్థులు, యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకోవాలని ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, ఇందూరు విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేశ్ సూచించారు. తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేల్ ఉత్సవ్‌లో భాగంగా బుధవారం 3వ రోజు వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను నరేశ్ ప్రారంభించారు. విద్యార్థులు దేశం, ధర్మం కోసం కంకణబద్ధులుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో బి శివ, అమృతాచారి, సాయికుమార్, నాగరాజు, సమీర్, అక్షయ్, లెనిన్, అజయ్, సతీశ్, మోహన్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన

సుభాష్‌నగర్: బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా నగరంలోని పులాంగ్ చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బీఆర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ పోలీస్ వ్యవస్థను వారి అనుకూలంగా మలుచుకుని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. దాడులకు పాల్పడ్డ కాంగ్రెస్ కార్యకర్తలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మల్లేశ్ యాదవ్, ఇప్పాకాయల కిశోర్, ముత్యాలు, బాలకృష్ణ, దేవర్ సంజీవ్, కెప్టెన్ రాజు, గిరివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ నాయకుల ధర్నా

నిజామాబాద్ సిటీ: రైతు ఉద్యమానికి మోదీ ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. బుధవారం ధర్నాచౌక్ వద్ద నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 45 రోజులుగా జాతీయ నాయకుడు జగత్‌సింగ్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని అన్నారు. దీక్షకు తాము మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కనీస మద్దతు ధర చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. రైతాంగ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతామన్నారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, అగ్గు ఎర్రన్న, సాయిలు, గంగాధర్, శివకుమార్, నారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగులే కీలకం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. నగరంలో శ్రావ్య గార్డెన్‌లో టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ, స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఉద్యోగ సంఘ నాయకులు లేవనెత్తిన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. టీఎన్జీవోస్ కల్యాణ మండపం కోసం రూరల్ పరిధిలో ఒక ఎకరం భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేనీ, జిల్లా అధ్యక్షుడు సుమన్, నేటికుంట శేఖర్, కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, శ్రీనివాసరావు, గైని గంగారాం, కొండల్‌రెడ్డి, పోల శ్రీనివాస్, చిట్టి నారాయణ రెడ్డి, నాగరాజు, దినేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు



పండ్లు పంపిణీ చేస్తున్న ఆర్ఎం జోత్స్న

ఖలీల్‌వాడి: రక్తదానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి అవకాశం ఉందని ఆర్టీసీ ఆర్ఎం జోత్స్న అన్నారు. జిల్లా కేంద్రంలోని నిజామాబాద్-1 ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ సరస్వతి, డిపో మేనేజర్లు ఆనంద్, సాయన్న, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, రాజేశ్, పర్సనల్ ఆఫీసర్ పద్మజా, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ సర్కిల్‌లో ఇద్దరు ఎస్సైలపై విచారణ!

ఖలీల్‌వాడి: భీమ్‌గల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు ఎస్సైలపై ఇసుక, పోలీస్‌స్టేషన్లలోనే సెటిల్‌మెంట్ల వ్యవహారంపై ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు తెలిసింది. సర్కిల్‌లోని ఓ ఎస్సై బంధువు పోలీసు అధికారిగా పని చేయడంతో అప్పటి సీపీ కల్మేశ్వర్ ద్వారా భీంగల్ సర్కిల్‌లోని ఓ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. గతంలో ఎస్సై పనిచేసిన చోట ఇసుక వ్యాపారులతో కుమ్మక్కైనట్లు నిఘా వర్గాలు డీజీపీకి రిపోర్టు అందించింది. ఆ జాబితాలో సదరు ఎస్సై పేరు ఉంది. కానీ ఎస్సై బంధువు హైదరాబాద్‌లో ఓ పోలీసు అధికారిగా ఉండటంతో సదరు ఎస్సైపై ఆరోపణలు వచ్చినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కానీ సదరు ఎస్సైపై ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ సీరియస్ అయినట్లు సమాచారం. అంతేకాకుండా ఈ సర్కిల్‌లో ఉన్న మరో ఎస్సై కప్పలవాగులో ఇసుకను వ్యాపారులతో మిలాఖత్ అయినట్లు విచారణ అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అంతేకాకుండా స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారు ఎస్సై ప్యాకేజీ మాట్లాడుకున్న తర్వాతనే ఫిర్యాదుపై స్పందిస్తారనే ప్రచారం ఉంది. దీంతో ఇక్కడ పోలీస్‌స్టేషన్‌లో సామాన్య ప్రజలు ఫిర్యాదు చేసేందుకు వచ్చేందుకు జంకుతున్నారని సమాచారం. గతంలో సదరు ఎస్సై పని చేసే చోట పేకాట కేంద్రాల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. ఈక్రమంలో భీమ్‌గల్ సర్కిల్‌లో పని చేసే ఇద్దరు ఎస్సైలపై నిఘా వర్గాలు ఇప్పటికే విచారణ చేపట్టాయని తెలుస్తోంది. ఇసుక రీచ్‌లతో పాటు పోలీస్‌స్టేషన్‌కు వచ్చేవారితో ఎస్సైల తీరుపై వివరాలను సేకరించి, నివేదికను పోలీసు ఉన్నతాధికారులకు అందించినట్లు తెలుస్తోంది.

సౌత్ ఇండియా యూనివర్సిటీ వాలీబాల్ కెప్టెన్‌గా భవాని



జక్రాన్‌పల్లి: సౌత్ ఇండియా యూనివర్సిటీ వాలీవాల్ కెప్టెన్‌గా కలిగోట్ పూర్వ విద్యార్థిని భవాని ఎంపికైనట్లు పీడీ యాదగిరి తెలిపారు. ఈ నెల 9 నుంచి 11 వరకు చెన్నైలో జెప్పియర్ యూనివర్సిటీలో నిర్వహించే వాలీబాల్ పోటీల్లో భవాని పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం భవాని నిజామాబాద్‌లోని గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. సౌత్ ఇండియా యూనివర్సిటీ కెప్టెన్‌గా ఎంపికైన భవానిని పాఠశాల హెచ్‌ఎం పురుషోత్తమచారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సువర్ణ, గ్రామ కమిటీ సభ్యులు అభినందించారు.

ఆధ్యాత్మికం

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్, జక్రాన్‌పల్లి గ్రామాల నుంచి అయ్యప్ప భక్తులు బుధవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఆయా గ్రామాల్లోని భక్తులు 41 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు. పడకల్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముల్లు కట్టుకున్నారు. కార్యక్రమంలో గురు స్వాములు రవి, శ్రీధర్, నితిన్ రెడ్డి, గంగారెడ్డి, వంశి, నరేందర్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,600	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	73,445	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	15	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాక్స్(తెలుగు)-10.25,1.20,10.30 మార్కో(తెలుగు)-4.15 పుష్ప-2(తెలుగు)-7.00
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-1.20 పుష్ప-2(తెలుగు)-3.50 మార్కో(తెలుగు)-7.45,10.35
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-10.50, 5.05,7.30 పుష్ప-2(తెలుగు)-1.10, 9.55

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.20,2.45 మార్కో(తెలుగు)-7.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-11.00,1.50, 4.40,7.30 పుష్ప-2 (హిందీ)- 10.20
స్క్రీన్-3	మార్కో(తెలుగు)- 11.05 పుష్ప-2(హిందీ)-2.10 పుష్ప-2(తెలుగు)-6.15 బేబీజాన్(హిందీ)-10.40
స్క్రీన్-4	క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00,7.55 క్రావెన్ ది హంటర్(ఇంగ్లీష్)-5.00 మార్కో(తెలుగు)-1.55, 10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)
నటరాజ్	మ్యాక్స్(తెలుగు)-2.00,9.00 క్రావెన్ ది హంటర్- 11.00,6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు)

క్లుప్తంగా

డీఐఈవోకు వినతి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం డీఈఐవో రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రెసిడెన్షియల్ భవనంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోందని అన్నారు. ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెంచిన చార్జీలను అమలు చేయాలి

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో, ప్రభుత్వ స్కూల్, మోడల్ స్కూల్, కేజీబీవీల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం సంతోషకరమైన విషయమని అన్నారు. కానీ పెంచిన చార్జీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. విద్యార్థులకు సరిపడా వంట మనుషులను పెట్టి ఆరోగ్యకరమైన భోజనం అందించేలా చూడాలని అన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు కుషాల్, సుబోద్, టోకు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

నిజామాబాద్ సిటీ: సంగారెడ్డిలో ఈనెల 25 నుంచి 28 వరకు నిర్వహించే సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కిషన్‌గంజ్‌లో వ్యాపారస్తులను, కార్మికులను, కలిసి విరాళాలు సేకరించారు. దేశంలో నిబద్ధతతో పేద ప్రజల సమస్యలను పరిష్కరించే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. కార్యక్రమంలో నాయకులు విఘ్నేశ్, నల్వాల నరసన్న, కటారి రాములు, ఉద్ధవ్, సతీశ్, రాజు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



సిరికొండ: ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎల్ రామ్ సూచించారు. బుధవారం సిరికొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్లు వస్తే స్పందించవద్దని తెలిపారు. సరైన సమాచారం లేని లింకులను ఓపెన్ చేయొద్దని అన్నారు. ఏఎస్సైలు బాల్‌సింగ్, రవీందర్, హెచ్‌ఎం సతీశ్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



సిరికొండ: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ రవీందర్ రావు సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను తహసీల్దార్ బుధవారం తనిఖీ చేశారు. భోజనానికి వినియోగిస్తున్న సరుకులను, బియ్యం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

గడ్కోల్‌లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు



సిరికొండ: అమరవీరుల స్మారకార్థం గడ్కోల్‌లో ఈ నెల 15, 16 తేదీల్లో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు పి రామకృష్ణ తెలిపారు. గడ్కోల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విప్లవోద్యమాలకు గడ్కోల్ కేంద్ర బిందువుగా నిలిచిందన్నారు. పిట్ల ఎల్లన్న, రాజేందర్, నడ్పి రాజాగౌడ్, నర్సయ్య, లక్ష్మణ్‌లు పోరాటంలో అగ్ర భాగాన నిలబడి పోరాడారని తెలిపారు. క్రీడా పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దామోదర్, బాబన్న, సాయారెడ్డి, రమేశ్, లింబాద్రి, కిశోర్, అనీస్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స

నిజామాబాద్ నాగారం: నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స చేసినట్లు వైద్యుడు అవీన్ సనర్ తెలిపారు. ఆస్పత్రిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. భీమ్‌గల్ మండలం బెజ్జోరాకు చెందిన గంగారాం ఈ నెల 6న చాతి నొప్పి, దమ్ముతో ఆస్పత్రికి వచ్చాడు. అతనికి 16 ఏళ్ల క్రితం జరిగిన ఓపెన్ హార్ట్, బైపాస్ సర్జరీ అయినా ప్రాంతంలో బాధపడుతున్నట్లు గుర్తించి మళ్లీ అలాంటి ఆపరేషన్ చేసి విజయవంతం చేసినట్లు తెలిపారు. సమావేశంలో సెంటర్ హెడ్ స్వామి, డీఎంఎస్ డాక్టర్ యజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ రూరల్: సంక్రాంతి విశిష్ట ప్రతిభా పురస్కారాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన సర్వేజనా సుఖినో భవంతు సంస్థ వ్యవస్థాపకుడు ఈఎస్ఎన్ నారాయణ బుధవారం పేర్కొన్నారు. సమాజ సేవ, సాహిత్యం, సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు, విద్య, వైద్యం, యోగ, కరాటే, మెమోరి పవర్ లాంటి విశిధ రంగాల్లో ప్రతిభవంతులైన సేవలనందిస్తున్నవారు ఈనెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9652347207 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

గొర్రెపాటి మృతి తీరని లోటు

తెయూ(డిచ్‌పల్లి): అద్భుతమైన మేధాశక్తి కలిగిన వ్యక్తి గొర్రెపాటి మాధవరావును కోల్పోవటం విద్యార్థి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. బుధవారం తెయూ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అక్షయ్, రాకేశ్, బిందు, ప్రవీణ్, నరేశ్, హుస్సేన్, సాయికిరణ్, ఆకాశ్, భీమేశ్, రాజేందర్, సరిత, భావని, నితిన్, భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్‌లో తనిఖీలు

సుభాష్‌నగర్: నగర శివారులోని హరిత ఇండస్ట్రీస్‌లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. రైస్‌మిల్‌లో పీడీఎస్ బియ్యం ఉన్నాయని ఫిర్యాదు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టారు. కానీ పీడీఎస్‌కు సంబంధించి బియ్యం లేకపోవడంతో తప్పుడు సమాచారంగా భావించి వెనుతిరిగారు. హరిత ఇండస్ట్రీస్‌లో ధాన్యం తనిఖీలు నిర్వహించగా తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.దీనిపై సదరు మిల్‌పై తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ధర్పల్లి: మండలంలోని దుబ్బాకలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతారెడ్డి బుధవారం అందజేశారు. నాయకులు గోసికొండ అశోక్, నర్సయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

నిజామాబాద్‌అర్బన్: వాసవి క్లబ్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక బర్కతపుర పాఠశాలలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, బాలురకు గాలిపటాల పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం కృపాల్‌సింగ్, చెన్న రవీంద్రనాథ్, చింతల భైరయ్య, జ్యోత్స్న, సుచిత్ర, అర్పిదా ఫిర్దోస్, వింద్య తాయి, ఆనంద్, దిలీప్ పాల్గొన్నారు.